# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana , Principal

## NEWS LETTER, JANUARY-2024

| S.No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 03.01.2024 | Savitribai Phule best women's |
| 2 | | Lecturer Award presentation |
| 3 | 09.01.2024 | Cricket tournament at Tamil Nadu |
| 4 | 12.01.2024 | Swamy Vivekananda Jayanthi |
| 5 | 25.01.2024 | Voter's day Celebrations |
| 6 | 26.01.2024 | Republic Day Celebrations |
| 7 | | |
| 8 | | |
| 9 | | |

# Savitribai Phule best Teacher Awards 03-01-2024




## సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం

**కుప్పం, నేటి ఆయుధం ప్రతినిధి, జనవరి 1,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు విద్యా పరిరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షత వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ సమాజంలో ఏ స్థాయి పౌరులను తీర్చిదిద్దాలన్న ఉపాధ్యాయులదే కీలకపాత్రనని ప్రధానంగా మహిళా ఉపాధ్యాయుల ద్వారానే ఖచ్చితమైన మార్పు తీసుకురాగలమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో పెరిగినప్పుడే మంచి సమాజాన్ని తీర్చిదిద్దగలమని, సావిత్రిబాయి పూలే వంటి స్త్రీలు పడిన కష్టాలు కన్నీళ్లు సమాజంలో మార్పును ఆశించడానికి వారు వేసిన మొదటి అడుగులే ఈనాడు మహిళా ఉపాధ్యాయులు గణనీయంగా పెరగడానికి కారణమని గుర్తు చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలుగు సాంస్కృతిక పరిరక్షణ సమితి



వ్యవస్థాపకులు పి తులసినాథం నాయుడు బాల్య దశ నుండి ఉత్తమ క్రమశిక్షణ మంచి నడవడిక అలవాటాలంటే కుటుంబంతో పాటు ఉపాధ్యాయుని పాత్ర ప్రాధాన్యత కలిగినదని గుర్తు చేశారు. అలాగే గౌరవ అతిథి తీగల వెంకటయ్య మాట్లాడుతూ సమాజంలో గొప్ప మార్పుకు సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి పట్టుదల ద్వారా మంచి సమాజాన్ని తీర్చిదిద్దగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ వేడి యం భాస్కర్ గారు మాట్లాడుతూ సమాజంలో తన వంతు కృషిగా సమాజ హితం కోసం సేవలందిస్తున్న వారిని గుర్తిస్తూ వారి బాధ్యతలను మరింత పెంచుతూ మంచి సమాజాభివృద్ధికి మంచి పౌరుడు గా ఉండాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ ఉమా పి ఈ ఎస్ మెడికల్ కళాశాలలో జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, డాక్టర్ సి రాజ్యలక్ష్మి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ యువరంజని, ఎన్ లక్ష్మి, శ్రీమతి కవిత, ప్రసన్న, జయలక్ష్మి, పుష్ప, తదితర అధ్యాపకులు సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల పురస్కారం పొందారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు ఇలాంటి పురస్కారాలు తీసుకోవడం సమాజంలో తమ బాధ్యత మరింత పెరిగిందని, నిస్వార్థమైన సేవలు అందిస్తూ తమ వంతుగా సమాజ హితం కోసం సేవలందిస్తూ ముందుకు సాగుతామని తమ మనోభావాలను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.


విద్యా పరిరక్షణ సమితి (రి)
ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం
GOVT.DEGREE COLLEGE KUPPAM
DONATED
by
B.A (H.E.P)
BATCH: 2019 - 2022

# Inter State Cricket Tournament at Tamil Nadu 09-01-2024






# Swamy Vivekananda Jayanthi 12-01-2024



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు
## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**కుప్పం, స్వర్ణసాగరం, జనవరి 12 :** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధ్యాత్మిక విషయాల గురించి సనాతన ధర్మం గురించి ప్రపంచానికి తెలియచెప్పిన వ్యక్తి వివేకానంద అని తెలియజేశారు. అలాగే ఆయన సందేశాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# Voter's Day Celebrations 25-01-2024

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది ఓటు



**కుప్పం, స్వర్ణసాగరం, జనవరి 25 :** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది ఓటు అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ తెలియజేశారు. గురువారం నాడు కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ఓటు అన్నది భారత పౌరుడి హక్కే కాకుండా బాధ్యత కూడా అని గుర్తు చేశారు. భారత పౌరులు ప్రతి ఒక్కరూ తమ ఓటు అన్న బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. చివరగా జాతీయ ఓటరు దినోత్సవం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమానాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి నారాయణమూర్తి, అధ్యాపకులు వెంకటాచలం, శ్రీనివాసులు తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వడిగ్రీ కళాశాలలో "జాతీయ ఓటర్ల దినోత్సవం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 25:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో "జాతీయ ఓటర్ల దినోత్సవం"ను రాజనీతి శాస్త్ర విభాగం వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డా? జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి ప్రజాస్వామ్యంలో ఓటు' అనే రెండు అక్షరాల పదానికి చాలా ప్రాముఖ్యత ఉందని, "ఓటు అనేది మన భద్రత, మన బాధ్యత, హక్కు, వాక్కు అని, ఓటు అనేది శక్తివంతమైన ఆయుధం అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా? .వి. నారాయణమూర్తి, ప్రసంగిస్తూ 'ఓటు' అనేది అవినీతిపై వేటు వేసి, అభివృద్ధికి ' చోటు కల్పిస్తుందని, చూపుడు వేలుతో తలరాతను మార్చగలిగే శక్తి ఒక ఓటు'కు మాత్రమే ఉందని. తెలియజేశారు. రాజనీతిశాస్త్ర విభాగం నుంచిం. శ్రీనివాసులు ప్రసంగిస్తూ నేటి యువత ఓటుహక్కును సరైన రీతిలో వినియోగించుకొని దేశాభివృద్ధికి దోహదం చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చరిత్ర అధ్యాపకులు వెంకటాచలం ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు 'ఓటు'అనేది చాలా ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్, వైస్-ప్రిన్సిపల్ చేతుల





మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు ర్యాలీ'లో పాల్గొని ప్రజలకు 'ఓటు "పైతివగాహన కల్పించారు.

# Republic Day Celebrations 26-01-2024

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




కుప్పం జనవరి 26 మనం న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కుప్పం నందు గత మూడు రోజులు నుండి 75 వ గణతంత్ర వేడుక కార్యక్రమం ప్రారంభ మైనాయి విద్యార్థులకు వ్యాచరచన, క్విజ్ ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఈ రోజు గణతంత్ర వేడుకలలో బహుమతులు అందజేశారు కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ మాట్లా డుతూ 75వ గణతంత్ర దినోత్స వం యొక్క విశిష్టతను తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి యందు ముఖ్యంగా యువతతో దేశభక్తి ని పెంపొందించుకొని దేశ పురోగతికి పాటుపడాలని తెలియజేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో రాజ్యాంగ విషయాలను స్వాతంత్ర సాధన ఘట్టంలో తెలుసుకోవడంలో అశ్రద్ధ చూపిస్తున్నారని యువత దేశానికే గర్వకారణంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలియజేశారు ఈ కార్యక్రమం రాజనీతి శాస్త్రం అధిపతి శ్రీనివాసులు, చరిత్ర ఉపన్యాసకులు వెంకటాచలం,సాలమ్మ, వెన్నెల, పురుషోత్తం, నాగరాజు, శశికుమార్ శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...
# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 26:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పంలో గతమూడు రోజుల నుండి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమైనాయి. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఆటలు,పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి శుక్రవారం రోజు గణతంత్ర వేడుకలలో బహుమతులను ప్రదానం చేయడమైనది.కళాశాల ప్రిన్సిపల్ డా? జంకా. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ75వ గణతంత్ర దినోత్సవం యొక్క విసిష్టతను తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి యందు, ముఖ్యంగా యువతలో దేశభక్తిని పెంపొందించుకొని దేశపురోగతికి పాటుపడాలని తెలియజేశారు. కళాశాల వైస్ 2 ప్రిన్సిపల్ నారాయణ మూర్తి ' విద్యార్థులలో రాజ్యాంగ విషయాలను, స్వాతంత్ర్య సాధన' ఘట్టాలు తెలుసుకోవటంలో శ్రద్ధ చూపిస్తున్నారని, యువత దేశానికే గర్వకారణంగా వివిధ అభివృద్ధి కార్యక్రమా 1.లలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజం రాష్ట్ర అధిపతి శ్రీనివాసులు, చరిత్ర ఉపన్యాసకులు వెంకటాచలం,సాలమ్మ, వెన్నెల, పురుషోత్తం, శ్రవాసులు, సుబ్రహ్మణ్యం, నాగరాజు,శ్రీకుమార్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు ఖరాయిలు పంచిపెట్టి జాతీయగీతంతో మ ముగించారు.

